# జీవితం - నాటకం

రచన:
శ్రీమతి పసల సీతారత్నమాంబ

(గత సంచిక తరువాయి)

మాట్లాడకుండ బయటకు నడుస్తున్న డాక్టరుని అలాగే చూస్తుండిపోయింది. మూర్తి డాక్టర్ననుసరించాడు. డాక్టరు చెప్పిన మాటలు విని మూర్తికి గుండె ఆగినంత పనైంది, కమలను గది బయటకు పిలిచి మెల్లగా చెప్పాడు. "రాధిక గారికి గుండె పెరిగింది. మనిషి చాల వీక్‌గా కూడా ఉంది. వారం రోజులకంటె ఎక్కువ బ్రతకదు. వెంటనే నర్సింగ్ హోమ్‌లో చేర్పించండి. నాకు తెలిసిన డాక్టర్లతో సంప్రదించి నా శక్తి, వంచనలేకుండ ప్రయత్నిస్తానని' చెప్పాడు. 'ఇప్పుడేం చేద్దాం' అన్నాడు మూర్తి. కమల సాణువైంది. సమయానికి రఘు కూడ లేదు. ఇప్పుడేమిటి చెయ్యటం? తనకు తానే ప్రశ్నించుకుంది కమల. రెండు రోజులలాగ గడచిపోయాయి. డాక్టరు వచ్చి రెండుపూటలా చూసి అవసరమైన మందులు వాడుతున్నాను, రాధికలో మార్పు లేదు అన్నాడు.

మూర్తి ఒక నిశ్చయానికి వచ్చిన వాడిలా 'కమలా, రాధికను ఈ రోజే హాస్పిటల్‌లో జాయిన్ చేద్దాం, రఘు వాళ్ళ నాటకం ఈ రోజుతో పూర్తవుతుంది. రేపే రఘు బయల్దేరి రావచ్చు. ఆ...ఏర్పాట్లేవో... చూడు' అంటూ బయటికి నడిచాడు.

మెల్లగా రాధికున్న గదిలోకి నడిచింది కమల.

'వదినా, నాకేమయింది, మీరు ఎందుకలా కంగారు పడుతున్నారు' మెల్లగా పక్కకు తిరుగుతూ అంది రాధిక. 'ఏమీ లేదు రాధీ! నిన్ను హాస్పటలుకు తీసుకెళ్తే త్వరగా నయమవుతుందంటున్నారు. ఏదీ కాఫీ త్రాగు' అంటు రాధికకు కాఫీ త్రాగించటానికి ప్రయత్నించింది. కాని రాధిక త్రాగలేదు.

* * * *

రఘు వాళ్ళ నాటక మొదలవబోతుంది. గ్రీన్ రూమ్‌లో అంతా మేకప్ అయి అంతా రెడీగా ఉన్నారు. ఆడిటోరియంలోనుండి మాటలు వినబడుతున్నాయి. గ్రీన్ రూమ్ లోనుండి అంతా స్టేజీమీదకు నడిచారు, ప్రార్థన అయిపోయింది. నాటకం మొదలయింది. రఘుకేదో దిగులు [illegible]ంది, చిక్కి శల్యమైన రాధిక రూపం కళ్ళల్లో కనుపిస్తుంది. రాధిక హెల్త్ అసలు బాగుండలేదు బాబు పోయిన దగ్గరనుండి-మూడు రోజులుగా తను కూడ లేదు. రాధిక ఎల్లా ఉందో? డైరక్టరు హెచ్చరికతో, రఘు వెంటనే లేచి స్టేజిమీదకు నడిచాడు. లేని ఉషారుగా తెచ్చుకుని-లోగడ చాలాసార్లు వేసిన నాటకం అవటం వలన బాగా నటించాడు రఘు. ఆడిటోరియంలో జనమంతా మైమరచి చూస్తున్నారు. ఉత్తమ నటుడుగా రఘుని, ఉత్తమ నాటకంగా 'జీవితం' నాటకాన్ని ఎన్నిక చేశారు. రఘుకి అంత సంతోషంలోను ఏమూలో దిగులు గూడుకట్టుకుంది. మేకప్ కడుక్కుంటున్న సమయంలో 'రఘు, నీకేదో టెలిగ్రాం' అంటూవచ్చాడు సురేంద్ర. 'రాధిక సీరియస్... స్టార్ట్ ఇమిడియేట్లీ... మూర్తి' అని ఉంది. రఘుకి ముత్యములు పోశాయి. వెంటనే టాక్సీలో స్టేషనుకొచ్చాడు. ఇంటికి వచ్చిన రఘు తాళంచూచి బిత్తరపోయాడు. ప్రక్కింటి బాబు 'మీకీ చీటి ఇమ్మన్నారంటూ' చిన్న చీటి ఇచ్చాడు. అందులో హాస్పిటలో అడ్రసు ఉంది. ఆ రిక్షాలోనే హాస్పిటల్ కెళ్ళాడు. రిక్షాదిగి లోపలికి పరుగెత్తాడు. మూర్తి ఎదురుగా వచ్చి 'రఘు' అన్నాడు.

'మూర్తి నా రాధికకు ఎలాఉంది' అంటు భుజాలు పట్టుకుని ఊపాడు. మౌనంగ ఏమి చెప్పలేనివాడిలా లోపలికి దారితీశాడు మూర్తి.

రాధిక మంచానికి బల్లిలా అంటుకుపోయిఉంది 'రాధీ నేను వచ్చేశాను ఇలా చూడు' అంటు ముఖం మీదకు వంగాడు. అలికిడి విని మెల్లగా కళ్ళు విప్పింది రాధిక. 'వచ్చారా...మీ నాటికానికి బహుమతి వచ్చిందా' అంది రఘుని చూస్తూ

'బహుమతేకాదు, నన్ను ఉత్తమ నటుడిగా ఎన్నుకున్నారు' అన్నాడు రాధిక చేతిని తనచేతిలోకి తీసుకుంటూ!

'అలాగా...చాలా సంతోషంగా ఉందండి...అబ్బ ...ఎంత మంచి వార్త విన్నాను' రాధిక వళ్ళంతా చమటపట్టి సన్నని వడుకు ప్రారంభమయింది. కమల భయంగా, మూర్తిని డాక్టరువద్దకు పంపింది. రఘు 'రాధీ' అంటూ మృదువుగా చెమట తుడవసాగాడు. 'కమల వదిన చేతులు కాళ్ళు తిమ్మిరెక్కుతున్నాయి' అంది రాధిక అదోరంగా చూస్తూ.

'ఏం పర్వాలేదు. రాధీ ..అన్నయ్య వచ్చారు.... తప్పక నయమవుతుంది' అంది ప్రేమగా జుట్టు నిమురుతూ.

తల అడ్డంగా త్రిప్పింది...'ఆయనను చూడటంకోసమే నేను బ్రతికింది. ఇక నేనేమైన పర్వాలేదు'

'అలా అనకు రాధీ' అంటు నోరుమూశాడు రఘు.

ఇంతలో మూర్తి డాక్టరుని వెంటబెట్టుకొచ్చారు,

రాధిక చెయ్యిచూసి పెదవి విరిచిచాడు డాక్టరు.

చూస్తుండగానే వణుకు ఆగిపోయి...శరీరం చల్లబడింది.

'ఐయామ్ సారీ మిస్టర్ రఘునాథ్' అంటూ బయటకు నడిచాడు డాక్టరు.

'రాధ' అంటూ పిచ్చిగా కేకపెట్టాడు.

*   *   *   *

కాలచక్రం ఎవ్వరికోసం ఆగకుండా తిరుగుతూనే ఉంది. రాధిక మరణంతో, రఘు దాదాపు పిచ్చివాడయ్యాడు. శోకాలు పెడ్తూన్న తల్లిదండ్రి రగువాళ్లను పలుకరించే స్థితిలోగూడా లేదు. ఇంటికి తిరిగి రమ్మని బ్యతిమిలాడారు. 'అమ్మ, రాధిక బ్రతికున్న రోజుల్లో ఒక్కసారైన వచ్చి చూచారుగాదు. ఇప్పుడెందుకమ్మ? నా బాబు పుట్టినపుడుగూడా, ఎన్నో ఉత్తరాలు వ్రాశాను. కాని మీరు రాలేదు. సరికదా, జవాబుకూడా లేదు. ఇప్పుడు నారాధ లేదు, నా బాబు లేడు, నావారెవ్వరులేరు, ఇప్పుడేమని మనుసు వచ్చెదమ్మ' అంటూ బావురమన్నాడు. కొడుకుని ఆ స్థితిలో వదలి వెళ్ళకలేక వెళ్ళారు.

రగుకి ఒక్కొక్క దినం..ఒక్క యుగంలాగడుస్తుంది. ఇల్లు విడిచి బయిటికిరావడం లేదు. మామూలు మనిషిని చేయాలని, మూర్తి దంపతులు చేసిన ప్రయత్నాలు విఫలమయాయి. రోజులు గడచిన కొలది అసి పంజరంగా అయిపోతున్నాడు. అసలు రఘేనా అన్పిస్తుంది. దూరాన్నుండి చూశేవారికి. ఓ రోజు నాటకాల సంస్థ డైరెక్టరు వచ్చాడు ఇంకా కొంతమంది సభ్యుల్ని వెంటపెట్టుకుని. విషయమేమిటాయని రఘు ఆలోచిస్తుండగనే, ఆయనే చెప్పారు. 'బంగ్లాదేశ రక్షణకు కొంత సొమ్ము ఇవ్వాలని మన సంస్థ తరపున, కాబట్టి'జీవితం' నాటకం వేసి వచ్చిన దబ్బు బంగ్లాదేశ్ రక్షణకు ఇవ్వమని, మన సభ్యులు నిర్ణయించారు. నిన్నీ స్థితిలో రమ్మనటానికిగూడ నోరు రావటంలేదు. కానీ నీవుతప్పితే, ఆ పాత్రనెవ్వరు పోషించలేరు' ఏమంటావన్నట్టు రఘు వంకచూశాడు. బంగ్లాదేశ రక్షణకు విరాళాలు ఇవ్వటానికి డ్రామా అంటే అంతకంటె కావలసిందేముంది. వెంటనే ఒప్పుకున్నాడు రఘు.

అనుకున్న కంటె కలెక్షను చాల వచ్చింది. జీవితం నాటకం మొదలయింది. చూసేకొలది చూడాలనిపించే నాటకం. రఘు ఆ పాత్రలో జీవిస్తున్నాడు జీవితం సంగ్రామంలో సగటు మానవుని జీవితం. చేసుకున్న భార్యకు పుట్టిన బిడ్డలకు, కడుపునిండ తిండి, వంటినిండ బట్ట ఇవ్వలేక చాలిచాలని జీవితంలో, పెరుగుతున్న సంసారంతో, ఆకాశాన్నంటుతున్న ధరలతో జీవించ్చం లా బ్రతుకుతుంటారు, మన సమాజంలో ఎంతోమంది సగటు మనల్లా! విధి వారినలా ఉండ నివ్వలేదు. హఠాత్తుగా పక్షవాతం వచ్చి కాళ్లు సచ్చుబడతాయి అతనికి. భార్య, పిల్లలు శోక సముద్రంలో మునిగిపోతారు. బాధ్యత వెన్నుతుస్తుంది. వచ్చిన నెల జీతం, అప్పులకు మందులకు సరిపోగా పిల్లలు అన్నమో అని అలమటిస్తుంటారు. భార్య వంట మనిషిగా, కూతురు పని మనిషికి, కొడుకు కూలివానిగా కుదురుతారు. ఇంటివద్దఉండే ఇద్దరు చిన్న పిల్లల్ని తనకు కాపలాగా పెట్టి వెళతారు, కాలం ఇలా గడిచినా, కొంతవరకు సాఫీగా జరిగిపోయేది, భార్య వంటచేసే ప్లీడరు గారింటిదగ్గర రాత్రిళ్లుకూడా ఎందుకుంటుందో చాలా కాలానికి గ్రహించాడు. కూతురు, పక్కింటి కుర్రాడు పది రోజులనుండి ఎందుకు కనబడటం లేదో ఊహించుకోలేకపోయాడు. అప్పడప్పుడు నాతతేలిన చంటతో చిరిగిన చొక్కాలతో వస్తున్న కొడుకిని కానిస్టేబుల్ చేతలతో ఇంటికి తీసుకొస్తేగాని తెలుసుకోలేకపోయాడువాడు, జేబులు కత్తిరేస్తున్నాడని.

'భగవాన్ వాళ్ళ జీవితాలు ఎందుకిలా అయిపోయాయి? భార్య వ్యభిచారిగా, కూతురు లేచిపోయింది, నా కొడుకు జేబుదొంగగా ఎందుకిలా అయిపోయారు. ఇదేనా నేను కలలుగన్న జీవితం. దీనికంతకి, కారకు లెవరు? వద్దు నాకా నికృష్టమైన జీవితంవద్దు. సమాజంలో సగటు మానవుని దానమ్మ పుట్టించకు' అంటూ ప్రాణాలు వదులుతాడు, నాటకంలో పాత్రతోబాటు, రఘు ప్రాణాలు వదిలాడు, ఆడిటోరియంలోని ప్రేక్షకులంతా గగ్గోలెత్తు


కథాంజలి

[స్థాపితము 1938]

విడి ప్రతి ... 25 పై.

సవత్సర చందా ... రూ 5-00

(ప్రత్యేక సంచికలతో సహా)

అన్ని హిగ్గిన్ బాథమ్స్, స్వదేశమిత్రన్ బుక్‌స్టాల్స్‌లోనూ దొరకును.

తున్నారు. ఆవేశానికి తట్టుకోలేక, ప్రాణంపోయిందన్నాడు డాక్టరు.

ముగిసింది రగు నటించిన నాటకం—

కాదు ముగిసింది రగు జీవించిన జీవితం

జీవిత నాటకం .. నాటక జీవితం ముగిసింది.

నాటకం పూర్తయింది... తెరపడింది...రగు జీవితానికి తెరపడింది. తన జీవితాన్ని కళామతల్లికి, అంకితం చేసిన రగు జన్మ పునీతమయింది.

* * * *

'ఏమండి పేపరు చూడండి, రఘూ అన్నయ్య పోటీ చేశారు' పేపరు తెచ్చింది కమల.

పేపరు చూస్తున్న మూర్తి కళ్లు చెమర్చినయి సైడు ఫోజుతో చక్కగా నవ్వుతున్నాడు రగు.

'ప్రముఖ రంగస్థల నటుడు రగునాద్ మరణం-నాటకాలలో మొదలైన తన జీవితం, నాటకాలతోనే అంతమయింది. రగునాద్ ఆత్మశాంతికి భగవంతున్ని ప్రార్థిస్తున్నాము' అని ఉంది.

'రగు నీవు చిరస్మరణీయుడు...నీవు చనిపోయిన నీ పేరు చిరస్థాయిగా నిలిచిపోయింది. ఆబాలగోపాలం నోట నీపేరే మారుమ్రోగుతుంది' స్వగతంలో అనుకున్నాడు మూర్తి.

(సమాప్తం)

'కథాంజలి'లో వెలువడే కథలన్నీ కేవలము కల్పితము. ఎవరినీ ఉద్దేశించి వ్రాసినది కాదు. రచయితల రచనలకు ఏమాత్రమూ మేము బాధ్యులము కాదు. —సంపాదకుడు.



పి. ఎన్. ఆర్. పిక్చర్స్‌వారి

'పిల్లా? పిడుగా?'లో

జ్యోతిలక్ష్మి, రామకృష్ణ: